




ణాలను ఏకం చేసి అన్నివర్గాలకు బీఆర్ఎస్ అన్ని కోణాల్లో చైతన్యాన్ని దశలవారీగా నూరిపోసింది. పార్టీని స్థాపించిన ఏడేండ్లకు ఈ ప్రాంత విద్యార్థి లోకానికి తెలంగాణ రావలసిన అనివార్యతను వివరించింది. తెలంగాణ



భవన్ వేదికగా 50 రోజులపాటు తెలంగాణలోని 94 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 21వేల మంది విద్యార్థులకు 2007లో ఆగస్టు 11 నుంచి అక్టోబర్ 9 వరకు శిక్షణ తరగతులు నిర్వహించింది. అక్కడినుంచి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన పట్టణాల్లో విద్యార్థి సదస్సులు నిర్వహించింది. వరంగల్ (హనుమకొండ), కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లా కేంద్రాల్లోనే కాకుండా కోరుట్ల, మహబూబాబాద్, మంచిర్యాల, గోదావరిఖని లాంటి ద్వితీయశ్రేణి పట్టణాల్లోనూ విద్యార్థి సదస్సులు జరిగాయి. వీటికి 15వేల నుంచి 50వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతీ సదస్సులో వివిధ రంగాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అణచివేత, విధ్వంసాలను స్వయంగా కేసీఆరే వివరించారు. 2008 డిసెంబర్ 29న లక్షలాది మందితో 'విద్యార్థి గర్జన' పేరుతో కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. 1969 ఉద్యమం చేదు అనుభవాలను పరిగణనలోకి తీసుకొని శాంతియుతంగా విద్యార్థిలోకం ఉద్యమంలో మమేకం అయ్యేందుకు కేసీఆర్ చేసిన వ్యూహం ఫలించింది. అంతేకాకుండా తెలంగాణలో అన్ని విశ్వవిద్యాలయాలు సహా విద్యా సంస్థల్లోని యువశక్తి పరిణామాత్మక, గుణాత్మక ఫలితాలను సాధించింది. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలో ఈరోజున్న యువనాయకత్వం అంతా ఆ సదస్సుల్లోంచి ఎదిగిందే.

**పోరాడిన సాంస్కృతిక జీవనాడి**

భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఎలా అయితే అస్త్రాలుగా చేసుకున్నారో తెలంగాణ ఉద్యమం, ప్రత్యేకించి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ మన సాంస్కృతిక చిహ్నాలను ఆయుధాలుగా మలచుకున్నది. 'బడి పలుకుల భాష కాదు... పలుకుబడుల భాష కావాలె' అని ప్రజాకవి కాళోజీ నినదించారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ కూడా ప్రజల వాడుక భాషనే తెలంగాణ వాద భాషగా చేసుకొని నాలుగుకోట్ల మందిలో భాషాభిమానాన్ని నూరిపోశారు. పది



## మిషన్ భగీరథ... హర్‌ఘర్‌జల్‌కు ప్రేరణ



రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రజలందరికీ ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథకు శ్రీకారం చుట్టింది. 'నిర్ణీత సమయంలోగా పూర్తి చేయకపోతే... వచ్చే ఎన్నికల్లో అసలు ఓట్లే అడగం' అని కేసీఆర్ యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో 2015 జూన్ 6న మిషన్ భగీరథ పైలాన్‌ను ప్రారంభించిన సందర్భంగా శపథం చేశారు. అన్నమాట నిలుపుకొన్నారు. ఈ ప్రాజెక్టు అమలు కోసం 'తెలంగాణ తాగునీటి సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్' (టీడీడబ్ల్యూఎస్‌సీఎల్) చేశారు. యుద్ధ ప్రాతిపదికన తొలిదశను పూర్తిచేసి సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండ గ్రామంలో 2016 ఆగస్టు 7న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. శుద్ధిచేసిన స్వచ్ఛమైన నీటిని నల్లాల ద్వారా నేరుగా ఇండ్లకే అందించి దేశానికి దిక్సూచిగా తెలంగాణ నిలిచింది. దేశంలో వివిధ రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం 'హర్‌ఘర్ జల్'కు మిషన్ భగీరథ స్ఫూర్తి కావడం విశేషం.